## అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలి : ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, జులై 24, ప్రభాత వార్త:**
అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ప్రతాప సింగారం గ్రామంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. బీజేపీ మండల కమిటీ చేపట్టిన ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు స్థానిక ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పేదలకు పంపిణీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. వెంటనే పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని ఎంపీపీ డిమాండ్ చేశారు. ప్రతాప సింగారంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద బీజేపీ చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మేడిపల్లి పోలీసులు అడ్డుకుని ఆందోళనకారులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీజేపీ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి, పార్టీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, నాయకులు బస్వరాజ్ గౌడ్, కొమ్మిడి దామోదర్ రెడ్డి, రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## జిల్లా నూతన అదనపు కలెక్టర్‌కు అభినందనలు


కలెక్టర్‌ని కలిసిన టిపిసిసి సభ్యులు చంద్రశేఖర్, జైపాల్‌రెడ్డి తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 24, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా నూతన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని ఆయన ఛాంబర్‌లో టిపిసిసి సభ్యులు చంద్రశేఖర్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిలు వెళ్లి మర్యాద పూర్వ కంగ కలిసి అభినందనలు తెలియజేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఆయనను వారితో పాటు పలువురు నాయకులు కలిసి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. టిపిసిసి సభ్యులు చంద్రశేఖర్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డిలు శాలువాతో సత్కరించి సన్మానించి అభినందనలు తెలియజేశారు. నాయకులు సూర్యప్రకాశ్‌రెడ్డి, సంతోష్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ మహారాజ్

# మహేందర్‌రెడ్డి తాండూరుపై ఆశలు వదులుకో..

### బీసీల సీటంటే అంత అలుసా..
### కాంగ్రెస్‌లో సీనియర్లకే ప్రాధాన్యత
### ఏఐసీసీ సభ్యుడు రమేష్ మహారాజ్ హితవు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 24, ప్రభాతవార్త :**
నాలుగు పార్టీలు మారిన మహేందర్‌రెడ్డికి తాండూరు కాంగ్రెస్ టిక్కెట్ ఆశలు వదులుకోవాలని ఏఐసీసీ సభ్యుడు ఎం.రమేష్ మహారాజ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీగా ఉంటూ తప్పుడు సర్వేలు నిర్వహించుకొని కాంగ్రెస్ టిక్కెట్ తనకే వస్తుందని చెప్పుకోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఈసారి కూడా కాంగ్రెస్ టిక్కెట్ తనకే వస్తుందని, ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో రమేష్ మాట్లాడుతూ గడచిన 60 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ బీసీలకే తాండూరు టిక్కెట్ ఇచ్చిందన్నారు. తన తండ్రి ఎం. మాణిక్‌రావు ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలుపొందగా ఒక దఫా ఏకగ్రీవంగా ఎన్నికైనారని గుర్తు చేశారు. 13 ఏండ్లు నిరాటంకంగా రాష్ట్ర కేబినేట్ మంత్రి పదవి నిర్వహించి తాండూరు ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. తర్వాత రెండు దఫాలు తమ చిన్నాన్న ఎం.చంద్రశేఖర్ ఎమ్మెల్యేగా గెలుపొంది కేబినేట్ మంత్రి చేపట్టి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తన చిన్నాన్న ఎం. నారాయణరావు ఒక దఫా ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజాసేవ చేశారన్నారు. 2009లో తాను స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినా తాండూరులో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించానని గుర్తు చేశారు. 2018లో అనారోగ్యం కారణంగా రోహిత్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చి గెలిపించానని, కొద్ది రోజులకే ఆయన టీఆర్ఎస్‌లో చేరి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. 1994 నుంచి తాండూరులో నాలుగుసార్లు గెలుపొందిన మహేందర్‌రెడ్డి అధికారం కోసం నాలుగు సార్లు పార్టీలు ఫిరాయించారని విమర్శించారు.

ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీగా ఉంటూ ఆయన భార్యను జడ్పీ ఛైర్‌పర్సన్, తన సోదరుడిని కోడంగల్ ఎమ్మెల్యేగా చేసినా కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకిగానే ఆయన తమ పార్టీ వైపు ఆశ పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్‌లో ఆయన చేరితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, జిల్లాలో కాంగ్రెస్ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలకు వెళ్లాలని సూచించారు. తాండూరులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కాంగ్రెస్ వైపు ఉన్నా రని, వారంతా బీసీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని గుర్తు చేశా రు. ఇంకా పార్టీలో చేరక ముందే తప్పుడు సర్వేలు చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. గతంలో కోవర్టు రాజకీయాలు చేసిన మహేందర్‌రెడ్డికి ప్రజలు గట్టి గుణపా ఠం చెప్పినా బుద్ధి రాలేదని రమేష్ మహారాజ్ విమర్శించారు.

ఇకనైనా నీతి, నిజాయితీగా ఉండాలని హితవు పలికారు. జడ్పీటీసీ ధారా సింగ్, సీనియర్ నేతలు ఉత్తమ్‌చంద్, పీ.జనార్ధన్‌రెడ్డి, హబీబ్ మాట్లాడుతూ రమేష్ మహారాజ్‌కే టిక్కెట్ వస్తుందని, తామంతా ఆయన నాయకత్వంలోనే పనిచేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో వికారాబాద్ ఎస్సీ రిజర్వు, మిగిలిన మూడు జనరల్ స్థానాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పటి వరకు పరిగి, కొడంగల్‌లో రెడ్లకే కాంగ్రెస్ టిక్కెట్లు కేటాయించారని, తాండూరు మాత్రం బీసీలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మాణిక్‌రావు మహారాజ్ కుటుంబానికి టిక్కెట్లు వచ్చాయని వివరించారు. ఈసారి రమేష్‌ను గెలిపించి తీరుతామని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.


దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలి
### అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జులై 24, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాయలంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ధరఖాస్తుల నుంచి అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వారి సమస్యలను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని ఆయన సూచచించారు. ఆయా శాఖలలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సంబంధిత అధికారులు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో నేడు 348 ధరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో...


ఫిర్యాదులను స్వీకరించిన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న నూతన డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 24, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను జిల్లా సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా నూతన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు ప్రజావాణి కోసం వచ్చిన ప్రజల నుంచి అదనపు కలెక్టర్ ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి జిల్లా రెవెన్యూ నూతన అధికారిణి హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవటానికి వస్తున్న ప్రతి ఒక్కరి ధరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు స్పందించి వెంటనే వాటి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియతో పాటు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షానికి పొంగిపొర్లిన రోడ్లు

### రెండుగంటల పాటు దంచికొట్టిన వాన.. ట్రాఫిక్ జామ్‌తో కిక్కిరిసిన ప్రధాన రహదారులు
### జలదిగ్బంధంలో రోడ్లు .. రంగంలోకి దిగిన సిపి స్టీఫెన్‌రవీంద్ర

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్ జులై 24(ప్రభాతవార్త)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నగర శివారు ప్రాంతాల రోడ్లన్నీ వరుద నీరుతో నిండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. రెండు రోజులుగా చెదురు మాదురుగా కురుస్తున్న వర్షాలతో బురుదమయంగా మారిన రోడ్లు సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రోడ్లన్ని జలమయంగా మారడంతో గంటల కొద్ది ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సైబరాబాద్, రాచకొండ పరిధిలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలో వర్షాల కారణంగా శివారు ప్రాంతాలకు వెళ్ల వల్సిన వేలాదిమంది ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎటు చూసిన భారీ వర్షానికి ప్రధాన చౌరస్తాలు వరుదనీరుతో కాలువలుగా పొంగి పోర్లుతు కనిపించాయి. దీంతో శివారు ప్రాంతాల్లో సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారులు ముందు జాగ్రత చర్యలు చేపట్టారు. ఎక్కడ కూడా ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలదిగ్బందంతో చిక్కుకున్నాయి. భారీ వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో బస్తీలకు ఉన్న ప్రధాన రోడ్లు వరుద నీరుతో నిండిపోవడంతో బస్తీ వాసులు కాలనీలకు కాలినడకన వెళ్లడానికి గంటల తరబడి ఉండిపోయ్యరు. వరుద నీరు తగ్గుముఖం పట్టె వరకు వేచి ఉండవల్సిన పరిస్థితి కొనసాగింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని గచ్చిభౌలి, మణికొండ, సరూర్‌నగర్, ఎల్‌బినగర్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, వంటి ప్రాంతాలన్ని భారీ వర్షానికి ఒక సారిగా ఉలికి పాటుకు గురయ్యాయి. రెండు గంటల పాటు ఎకదాటిగా కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు ఎటు చూసిన వర్షం వరుద ఒకసారిగా రోడ్లపైకి పొంగి పొర్లండంతో స్థానికంగా ఉండే ప్రజలు ప్రయాణికులు ఒక సారిగా షాక్‌కు గురైయ్యారు. శివారు ప్రాంతాలకు అనుకోని ఉన్న జాతీయ రహదారులు బెంగుళూర్, నాగార్జునసాగర్, విజయవాడ, శ్రీశైలం రోడ్లలో కూడా ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. ఎక్కడి కక్కడే ట్రాఫిక్ నిలిచి పోవడంతో ఉద్యోగులు గంటల కొద్ది వాహానాలోనే ఉండిపోవడం కొనసాగింది. మరికొన్ని ప్రాంతాలో ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఉండి వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాతానే ఇంటికి ప్రయాణం కొనసాగించారు. రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాల ప్రజలు ఒక సారిగా పద్మ వ్యూహంలో చిక్కుకపోయినట్లు గంటల తరబడి ఉండవల్సి వచ్చిదని పలువురు ప్రయాణికులు అభిప్రాయ పడ్డారు. సైబరాబాద్ సిపి స్టీఫెన్‌రవీంద్ర వెంటనే ట్రాఫిక్ సిబ్బందితోపాటు, శాంతిభద్రతల సిబ్బందిని రంగంలోకి దింపారు. ట్రాఫిక్‌ను చకచక క్లియర్ చేయించడానికి సిపి స్టీఫెన్‌రవీంద్ర సైబరాబాద్ పరిదిలోని పలు ప్రధాన చౌరస్తాలను స్వయంగా పరిశీలించి ట్రాఫిక్‌ను క్రమబదికరించారు. రాత్రి 8,నుంచి 9 గంటల ప్రాంతంలో కొన్ని రోడ్లు కొంత వరకు వరుద నీరు తగ్గడంతో కొంత వరకు ప్రజలు ఇళ్లకు చేరుకోవడం జరిగింది. సైబరాబాద్ పోలీసు అధికారులు తమ సిబ్బందిని భారీగా రంగంలోకి దింపారు.


భారీ వర్షానికి పొంగిపొర్లిన రోడ్లను పరిశీలిస్తూ వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా చూస్తున్న సిపి స్టీఫెన్‌రవీంద్ర,సిబ్బంది




మన్సూర్ అలీని సన్మానిస్తున్న వీర్లపల్లి శంకర్

## పార్టీ నియమాలు అతిక్రమించోద్దు

**షాద్‌నగర్, జులై 24, (ప్రభాతవార్త) :**
రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి కట్టుగా పని చేయాలని, పార్టీ నియమాలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర పరిశీలకుడు మన్సూర్ అలీఖాన్ హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లా పార్టీ సమావేశంలో షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ ఖాన్‌ను వీర్లపల్లి శంకర్ శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ పరిశీలకుడు మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు. కర్ణాటక ఎన్నికల మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, పార్టీకి పూర్వవైభవం రావడం తథ్యమని ఆయన అన్నారు. ఇలాంటి కీలక సమయంలో ఎవరైనా పార్టీ నియమాలకు విరుద్ధంగా నడుచుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా నాయ కులను హెచ్చరించారు. ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం
### టీపీసీసీ నూతన సెక్రటరీ మన్సూర్‌అలీఖాన్ కు స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షుడు


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంఛార్జీ చల్లా నర్సింహ్మారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జులై 24, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం సోమవారంహైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ నూతన సెక్రటరీ మన్సూర్ అలీ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ... నూతన ఇంఛార్జీగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన ఇంఛార్జీ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ వీరి సలహాలు సూచనలు పాటిస్తూ రాబోయే ఎన్నికలలో పార్టీ అధికారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. జిల్లా కమిటీలు, మండల కమిటీలు, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తామని రంగారెడ్డి జిల్లాలో ఎనిమిదికి ఎనిమిది స్థానాల్లో గెలిచి రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు కొరకు రంగారెడ్డి జిల్లా తరపున కృషి చేస్తామన్నారు. గ్రామల్లో బూత్ స్థాయి ఓటర్ లిస్టు సమగ్ర కార్యాచరణకు కృషి చేస్తామని యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ బీసీ సెల్, మైనార్టీ సెల్ అనుబంధ సంఘాలతో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి, గౌరీ సతీష్, చేవేళ్ల ఇంఛార్జీ జోష్ణరెడ్డి, మహేశ్వరం ఇంఛార్జీ విజయరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు వీర్లపల్లి శంకర్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కుమారుడు మృతి.. తండ్రికి గాయాలు

**కుల్కచర్ల, జులై24,ప్రభాతవార్త;** బండవెల్కిచర్ల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో కుమారుడి మృతి తండ్రి గాయాలపాలు కావడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. కుల్కచర్ల ఎస్ఐ రాసుల శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన చరణ్ తండ్రి అశోక్ ఎమ్‌హెచ్ 42ఎడి 1965 గల ద్విచక్ర వాహనంపై బండవెల్కిచర్ల నుండి కుల్కచర్ల వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాలి ఆటో ఢీ కొట్టడంతో కొడుకు చరణ్ అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి అశోక్‌కు తీవ్ర గాయాలు కావడంతో అతనిని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

## ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలి

**కీసర,జులై24,ప్రభాతవార్త:** మున్సిపల్‌లో అన్ని విభాగాల నుండి పనులు త్వరితగతిన పూర్తి చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. సోమవారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో కమీషనర్ రాజేంద్రకుమార్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధిపతులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని. పన్నుల వసూలులో ప్రత్యేక శ్రద్ధ వహించి, మున్సిపల్ రెవెన్యూ పెంచుతూ మున్సిపల్ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.

# డబుల్ బెడ్‌రూంల పేరుతో కేసీఆర్ దగా


బీజేపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కీసర పోలీస్‌స్టేషన్‌కి తరలిస్తున్న దృశ్యం

**కీసర,జులై24,ప్రభాతవార్త:** గత 9 సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణాలో ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇండ్లు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని బిజేపి పార్టీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చీర్యాల గ్రామ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి అన్నారు. సోమవారం బిజేపి పార్టీ అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీలో గల రాజీవ్ గృహకల్ప కాలనీ వద్ద అసంపూర్తిగా ఉన్న ఇండ్ల సందర్శనకు వెళ్లిన బిజేపి నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కీసర పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను, ఆశలను, తన అధికార పీఠానికి మెట్లుగా కేసీఆర్ వాడుకున్నారని అన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వడంలో ఊరుకో కోడి ఇంటికో ఈక అన్నట్లు కేసీఆర్ వ్యవహరశైలి ఉందని ఎద్దేవా చేశారు. ఉండుకంటే 20 వేల కోట్లతో 3 లక్షల ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన కేసీఆర్ సర్కార్ ఇప్పటివరకు అరకొరగా కొన్ని మాత్రమే ఇచ్చి పేద ప్రజలకు ఆశలను కల్పించి మోసం చేయడం కేసీఆర్ ద్వంద నీతికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. అలాగే కేంద్రంలోని మోడీ సర్కార్ 2016లో తెలంగాణ రాష్ట్రానికి 2.91 లక్షల ఇండ్లు కేటాయించిందన్నారు. దానికి గాను 1,311 కోట్లు ఇవ్వడమే కాకుండా 8,624 కోట్ల రుణాన్ని కూడా మోడీ సర్కార్ కేసీఆర్ సమకూర్చిందని అన్నారు. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 20 వేల ఇండ్లు కూడా లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. కొన్ని నిర్మాణం చేసి శిధిలావస్థలో ఉన్నా కూడా ఎందుకు లబ్ధిదారులకు ఇవ్వడం లేదో అర్థం కావడం లేదన్నారు. కేంద్రం డబ్బులతో నిర్మాణం చేసిన పేదల ఇండ్లను సందర్శించడానికి వెళ్లిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని వర్షంలో సైతం అరెస్టు చేయడం కేసీఆర్ ప్రభుత్వం అభద్రభావానికి, నియంతృత్వ ధోరణికి పరాకాష్ట అని, తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. నాగారం, దమ్మాయిగూడ, కీసర మండల బిజేపి నాయకులు రాజీవ్‌గృహకల్పలోని పేదల డబుల్ బెడ్‌రూంలను సందర్శించడానికి వెళుతుంటే కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని పోలీస్‌లను ఎందుకు అక్రమ అరెస్టులు చేయించారు అని నిలదీశారు. పేదల డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్దిదారులకు తక్షణమే మంజూరు చేయాలని బిజేపి పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు దేశం మల్లేష్‌గౌడ్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు మోర నాగమల్లారెడ్డి, కౌంసర్ల లక్ష్మి, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి డొం కని రవీందర్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధులు రాగుల అశోక్ ముదిరాజు, గాలి సంపత్ యాదవ్, అసెంబ్లీ కో కన్వీనర్ బోడ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కోల బాలరాజు, కొండబోయిన నాగరాజు, రామక్కపేట రవీందర్‌రెడ్డి, బింగి రమేష్‌గౌడ్, కమలాకర్, నాయకులు జెమ్మల మధుసూధన్‌గౌడ్, కర్లపూడి జోగారావు, దొబ్బల శ్రీశైలం, మెట్టు మహేందర్ యాదవ్, నల్ల వెంకట్‌రెడ్డి, విక్రంసింగ్ ఠాకూర్, ఎల్లాని నాగరాజు, బండారు శ్రీనివాస్‌రెడ్డి, కొల మల్లేష్, యంజాల రామక్రిష్ణరెడ్డి, కంచుగంట బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో మొక్కలు నాటుతున్న జెడ్పీటీసీ వైస్ చైర్మన్ ఈట గణేష్ తదితరులు

## మానవ మనుగడకు ప్రాణాధారం మొక్కలు

### టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన జెడ్పీవైస్‌చైర్మన్

**నందిగామ, జూలై24, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు మానవ మనుగడకు మొక్కలే ప్రాణాధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జెడ్పీటీసీ వైస్ చైర్మన్ ఈట గణేష్ పిలుపు నిచ్చారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో టిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీవైస్ చైర్మన్ మొక్కలు నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన హరితహారం కార్యక్రమ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలన్నారు. పచ్చధనంతో హారిత శోభితం చేసే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఈశ్వర్, కృష, సింగిల్ విండో డైరెక్టర్ దార సురేష్, టిఆర్ఎస్వి నాయకులు నర్సింలు, కుమ్మరి నర్సింలు, తుపుడు శ్యామయ్య, పబ్బతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రజావిశ్వాసం చూరగొనాలి

### వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి



పోలీస్ అధికారులను సన్మానిస్తున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

**ఆమనగల్లు, జూలై24, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ప్రజా విశ్వాసం చూరగొంటే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి సమాజంలో కీర్తింపబడుతారని ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, రైతుబంధు సమన్వయ సమితీ మండల కన్వీనర్ నిట్టనారాయణలు అన్నారు. శాంతి భద్రతలలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అందుకు పోలీసులే కారణమని వారు కొనియాడారు. ఆమనగల్లు పోలీస్‌సర్కిల్, పోలీస్‌స్టేషన్‌ల కార్యాలయాలకు సిర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు, ఎస్‌హెచ్ఓగా బాల్‌రాంనాయక్ నూతనంగా పదవిబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అనంతరెడ్డి, నిట్టనారాయణలు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సత్కరించారు. సిఐ కార్యాలయ ఆవరణలో ఇద్దరు అధికారులకు శాలువాలు కప్పి సన్మానించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గండికోట శంకర్, రూపం వెంకట్‌రెడ్డి, రవి, పరమేష్, వెంకటయ్య, జంగయ్య, మైసయ్య, కొప్పు కుమార్, నర్సింహ్మా, గణేశ్, కేశవులు, నరేందర్, వెంకటయ్య, కృష్ణ, విజేందర్ ఉన్నారు.

## మార్పు కోసం..మహా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు గోరటి భరత్, లండం మల్లేశ్

**ఆమనగల్లు, జూలై24, ప్రభాతవార్త:** అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న హైదరాబాద్ నగరంలో మార్పు కోసం మహా ఉద్యమం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ అన్నారు. రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో లక్షమంది విద్యార్థులతో కదనభేరి బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో రాష్ట్ర నాయకులు లండం మల్లేశ్‌తో కలిసి భరత్ బహిరంగసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా గోరటి భరత్, లండం మల్లేశ్‌లు విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలను వివరించి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పేరుకుపోయాయని, ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కరువైపోయాయని వారు ఆరోపించారు. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ మార్పును కోరుకునే విధంగా మార్పుకోసం మహా ఉద్యమం పేరిటి సభను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో కొత్త సురేశ్, మొక్తాల సాయి, సుమన్‌నాయక్, శంకర్, సంజయ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

### పిఆర్‌టియు టిఎస్ యాలాల మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి

**తాండూరు, జూలై 24, ప్రభాతవార్త:** సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని పిఆర్‌టియు టిఎస్ యాలాల మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, తపస్ అధ్యక్షులు వీరేశం పిలుపునిచ్చారు. సోమవారం సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల తహసిల్దార్ గోవిందమ్మ, ఎంపిఈఓ యాదయ్య చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర కొనసాగుతూ ఈ నెల 29న తాండూరు పట్టణానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ సంకల్ప యాత్రకు పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఘనంగా స్వాగతం పలకాలని అన్నారు. మన కోసం మన కుటుంబాల భవిష్యత్తుకోసం ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వంలో చలనం ఏర్పడి సిపిఎస్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ మండల కార్యదర్శి యాదయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, శ్రీధర్, పండరి, మోహిన్, సంతోష్, రాఘవేందర్ జ్యోషి, జిహెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు ఖాసింబీ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుక

**శంకర్‌పల్లి, జూలై 24 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పట్టణంలోని బద్దం జ్యోతి కన్వెన్షన్ హాల్లో సోమవారం ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జన్మదినోత్సవాన్ని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేల మంది బిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెఎస్ రత్నం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌ను మూడోసారి సిఎంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండకల్ గ్రామ ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి, పిల్లిగుండ్ల గ్రామ ఉపసర్పంచ్ ధరణి ఐలయ్య, శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు గండేటి శ్రీనాథ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్ రాథోడ్, శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవుని పరమేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిపి బీర్ల నరసింహ, శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ దండు సంతోష్ పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, జూలై24, ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సును కాంక్షించి బాలాజీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవలను కొనసాగించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు ఠాకూర్ బాలాజీసింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రస్టు స్వచ్ఛంధ ఆదర్శంగా నిలవాలని వారు కాంక్షించారు. రాష్ట్ర పురపాలక, ఐటీశాఖల మంత్రివర్యులు కేటీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఆమనగల్లు మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో మహిళలకు కుట్టుమిషన్లను బాలాజీసింగ్ సమకూర్చారు. మంత్రి కేటీఆర్ జన్మదినం కేక్ కట్ చేసిన అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు వేరువేరుగా కుట్టుమిషన్లు పంపిణి చేశారు. ఈ సంధర్బంగా ట్రస్టు సేవలపై ప్రశంసల జల్లు కురిపించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ అనితవిజయ్ ఏర్పాటు చేసిన కేటీఆర్ జన్మదినం వేడుకలలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, నిట్టనారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు పత్యానాయక్, దోనాదుల కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కమటం రాధమ్మ వెంకటయ్య, మోత్యానాయక్, గూడూరు భాస్కర్‌రెడ్డి, వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, సురమళ్ళ సుభాష్, నీరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, రమేశ్‌నాయక్, రూపం వెంకట్‌రెడ్డి, అప్పం శ్రీను, పూసలి సత్యం, సరితపంతునాయక్, వస్పుల సాయిలు, వద్దె వెంకటేశ్, గణేశ్‌నాయక్, గండికోట శంకర్, జంతుక అల్లాజీ, ఖాదర్‌ఖాద్రి, పురుషోత్తం, చలిచీమల సతీష్, వస్పుల రంజిత్, అవ్వారి శివలింగం, గాజుల శ్రీను, గోల్డు రాము, ఒగ్గు మహేశ్, మెకానిక్ బాబా, విజయ్ రాథోడ్, చుక్కా వెంకటయ్య ఉన్నారు.

## కొత్తూరులో కులసంఘాలకు
# కేటాయించిన రద్దుచేయాలి

### పేదలకు నివేషన స్థలాలు అందించాలి : సర్పంచ్ వసంత

**కందుకూరు, జూలై 24, ప్రభాతవార్త:** కొత్తూరు గ్రామ పరిదిలోని సర్వే నెంబర్ 210లో ఉన్న భూమి స్థానికులకు నివేశన స్థలాలుగా కేటాయించాలని 2007 సంవత్సరంలోనే కొంత స్థలాన్ని నివేశన స్థలాలుగా పట్టాలు ప్రభుత్వం ఇచ్చిందని కొత్తూరు సర్పంచ్ పల్లె వసంతకృష్ణాగౌడ్ మిగతా స్థలాన్ని స్థానిక పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయ మై సోమవారం గ్రామ పంచాయతీ సభ్యులతో కలిసి వెల్లి మండల తహసీ ల్దార్‌కు వినతి పత్రాన్ని అంద జేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వసంత మాట్లాడుతు కొత్తూరు గ్రామ పరిదిలో ఉన్న ప్రభుత్వ భూమిలో గతంలోనే గోదాముల ఏర్పాటు పేరుతో కొంత భూమిని తీసుకున్నారని నేడు కులసంఘాల అవుసరాలంటు మరికొంత బాగాన్ని తీసుకోవడం జరుగుతుందని దానివలన పేదలకు బవిష్యత్తులో నివేశన స్థలం దొరకకుండా పోతుందని నేడు భూముల దరలు విపరీతంగా పెరిగిపోయాయని కూలీనాలి చేసుకుని జీవనం సాగించే పేదవాడు భవిష్య తులో తమ కుటుంబ అవుసరాలకు ఇంటి స్థలాన్ని కొనలేని పరిస్తితులు ఉంటాయని అసమయంలో ప్రభుత్వ భూమి అందుబాటులోన ఉంటే పేదలకు మేలు జరుగుతుందన్నారు. ఇ విషయాన్ని గుర్తించి కులసంఘాలకు కేటాయిస్తున్న స్థలాలను రద్దుచేయాని అస్థలాన్ని స్థానిక పేదలకు దక్కేలా చూడాలని వసంతకృష్ణగౌడ్ అధికారులకు ప్రభుత్వానికి విన్నవించారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

**కందుకూరు, జూలై 24, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె 19 వ రోజుకు చేరుకుంది. సిఐటియు అధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముంగిట జరుగుతున్న పంచాయతీ కార్మికులను ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ మాట్లాడుతు ఫ్యాన్‌లకింద కూర్చుని పనిచేసే ఉద్యోగి పాలకవర్గా లు లక్షల రూపాలయ జీతాలు తీసుకుంటున్నారని ప్రజలకోసం ప్రాణాలను పనంగా పెట్టి మురికితో, చెత్తతో కుస్తిపడుతు ప్రజలకు పారిశుద్యాన్ని పంచి పెడుతున్న కార్మికులకు పూట గడవని పరిస్తితుల ఏర్పడ్డాయని వాపోయారు. పంచాయతీ కార్మికులు తమ హక్కుల సాదనకై 19 రోజులుగా నిరవదిక సమ్మె చేస్తుంటే పాలకవర్గాలు పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. కరోన సమయంలో పారిశుద్య కార్మికులను కనిపించే దేవుళ్ళుగా పొగడిన పాలకులు నేడు వారి గోడువినే పరిస్తితి లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్మికుల గోడు విని వారికి సముచిత న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## కేటీఆర్ పిలుపు మేరకు దివ్యాంగులకు ఉచిత బస్సుపాసులు పంపిణీ చేసిన జడ్పీటీసీ

**షాద్‌నగర్, జూలై 24, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తన జన్మదినోత్సవ సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యాక్రమానికి శ్రీకారం చుట్టి పలువురికి సహాయ సహాకారాలు అందించాలని పిలుపునిచ్చారు. దీంతో స్పందించిన కేశంపేట మండల జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్‌రెడ్డి కేటీఆర్ఎస్ జన్మదినోత్సవం సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో మండలంలోని పలువురు దివ్యాంగులకు సోమవారం గిఫ్ట్ ఏ స్మైల్ కింద ఉచిత బుస్సు పాసుల సౌకర్యాం కల్పించి దివ్యాంగులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పలువురికి సహాయం అందించడం జరిగిందని ఆమె వివరించారు. కేటీఆర్ జన్మదినోత్సవాన్ని దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మీనారాయణ, కె.నర్సింలు, పకీరగౌడ్, లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య, జనార్ధన్‌గౌడ్, అబ్బి శ్రీను, జహంగీరన, భీమయ్య, కటిక రాజు, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలి

**షాబాద్, జూలై 24, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు నర్సింలు తెలిపారు. సోమవారం షాబాద్‌లో ప్రజాచైతన్య సమితి చేవెళ్ల నియోజకవర్గ కార్యదర్శిగా ఎర్ర నర్సింలును ఏకగ్రీవంగా ఎన్నుకుని ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల పరమేష్, నాయకులు సత్యం, ప్రవీణ్, శ్రీనివాస్, మహిపాల్, మహేందర్, వెంకటయ్య, రవి తదితరులు ఉన్నారు.





నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన జీనుకుంట కాశి విశ్వనాథ్‌ను మొయినాబాద్ మండల బిఎస్పీ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక చేసిన దృశ్యం

## రాబోయే రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారం

**మొయినాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో బహుజనులదే రాజ్యాధికారమని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ క్షత్రియ అన్నారు. మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన జీనుకుంట కాశి విశ్వనాథ్‌ను మొయినాబాద్ మండల బిఎస్పీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ క్షత్రియ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజనులు అధికారాన్ని దక్కించుకుంటారని అన్నారు. బిఎస్పీ ప్రజల గుండెల్లోకి చొచ్చుకుపోతోందని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి బిఎస్పీకే అధికారం ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నారని అన్నారు. ఆయన అలుపెరుగని ధీరుడిలా పని చేస్తూ బహుజన రాజ్యాధికారం కోసం కంకణం కట్టుకున్నారని అన్నారు. నూతనంగా ఎన్నికైన కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ బిఎస్పీ అంటే సొంత ఇంటి పార్టీగా భావిస్తున్నానని, రాష్ట్ర నాయకత్వం తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అడుగుజాడల్లో నడిచి పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు జి చందు, ఇన్‌చార్జి రాజమహేంద్ర వర్మ, జిల్లా కార్యదర్శి అబ్రహం లింకన్, మండల బిఎస్పీ నాయకులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

**తాండూరు, జూలై 24, ప్రభాతవార్త:** తాండూరు లారీ గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. సోమవారం అసోసిఏసన్ సభ్యులు రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను శుభప్రద్ పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. తాండూరు లారీ గూడ్స్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన అసోసిఏసన్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు డాక్టర్ జాఫర్, సభ్యులు వహాబ్, గోపాల్, మొహ్మద్ యూసుఫ్, గఫ్ఫార్, జహూర్, శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు అబిద్, చౌస్, భాను, కుర్వ బాలు, విజయ్, హరీష్, శ్రీశైలం, ప్రశాంత్, సచిన్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీ టూ పీజీ ఉచిత విద్యనందిస్తున్న ప్రభుత్వం

### -ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, జూలై 24, (ప్రభాతవార్త) :** కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్యానందిస్తూ విద్యాభివృద్ధికి పెద్ద పీట వేసి అధికంగా నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పులుసు మామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని 5.65 కోట్లతో నిర్మించిన కాస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. నాణ్యమైన విద్యా బోధన కోసం గురుకులాలను ఏర్పాటు చేసిన సర్కార్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అన్నారు. ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాక్షించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎమ్మార్వో ఆంజనేయులు,, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, నర్పంచులు శరీఫా బేగం జహంగీర్, నర్సింహ్మారెడ్డి, నర్సింలు, శ్రీధర్‌రెడ్డి, రాంరెడ్డి, గుర్ల రాంచంద్రయ్య, నాయకులు గోపాల్, మన్నె నారాయణ, దర్గా రాంచంద్రయ్య, ఎంఈఓ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



కస్తూర్బా గాంధీ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## పార్ట్‌టైం హిస్టరీ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**మొయినాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వికారాబాద్ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థినులకు హిస్టరీ బోధించేందుకు పార్ట్‌టైం ప్రాతిపదికన లెక్చరర్‌గా పని చేసేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్టుగ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని, అయితే పిహెచ్‌డి, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల 27 సాయంత్రం 4 గంటల్లోగా మొయినాబాద్ మండలం తోల్‌కట్ట సమీపంలోని ఎస్వి విద్యా సంస్థల క్యాంపస్‌లో ఉన్న డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డా.శర్మ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్, డెమో ద్వారా నియామకం ఉంటుందని తెలిపారు.

## పది విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**మొయినాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నాడు మొయినాబాద్ మండల పరిధిలోని అండ్డాపూర్ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. దాత విద్యుత్ శాఖలో పని చేసే సీనియర్ అసిస్టెంట్ బి. సుచిత్ర సహకారంతో 22 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఆరు నోట్ పుస్తకాల చొప్పున పంపిణీ చేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు మూడే రవినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధా నోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుంచి పదవ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్టును అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఇంరా పరీక్ష ఫీజులు చెల్లించడం, ఎగ్జామినేషన్ కిట్లు అందించడం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, సంజీవ్‌కుమార్, సంగీత, నగేష్‌బాబు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలో వరినాట్లు వేసిన ఏబివిపి నాయకులు



రెడ్డిపల్లి గ్రామ రోడ్డుపై గోతులు ఏర్పడి వర్షానికి చెరువులా మారిన చోట వరినాట్లు వేసిన ఏబివిపి నాయకులు

**మొయినాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామ రోడ్డు గోతులుగా ఏర్పడి నీరు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, ఆ రోడ్డు వేసే వంకు కనీసం మరమ్మతులైనా చేయాలని ఏబివిపి రాష్ట్ర నాయకుడు షాపురం శ్రీకాంత్ అన్నారు. రెడ్డిపల్లి గ్రామ రోడ్డుపై గోతులు ఏర్పడి వర్షానికి చెరువులా మారిందని, పలుసార్లు అధికారులకు వివరించినా పట్టించుకోలేదని అన్నారు. ఇందుకు నిరసనగా సోమవారం తన బృందంతో కలిసి రోడ్డుపై పెద్ద గుంతల్లో చేరిన నీటిలో వరినాట్లు వేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రెడ్డిపల్లి రోడ్డు నుంచి పది గ్రామాలకు వెళ్లేందుకు ఇదే రోడ్డు అయినందున కొత్త రోడ్డు వేయలేదని అన్నారు. వీరన్నపేట్, మోత్కుపల్లి, ఎలుక కూడా, చిన్న మంగళారం వంటి పది గ్రామాలకు వెళ్లే ప్రజానీకానికి తీవ్ర ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మొయినాబాద్ ఎంపిడిఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏబివిపి నాయకులు శ్రీకాంత్, అజయ్, మధు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు

### చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇంచార్జి దేశమోళ్ల ఆంజనేయులు

**చేవెళ్ల, జూలై 24, ప్రభాతవార్త** ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని, ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించకపోవడం విడ్డురంగా ఉందని చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇంచార్జి దేశమోళ్ల ఆంజనేయులు అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వంచారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇంచార్జి దేశమోళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన చేవెళ్లలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు 10 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. రాజకీయ పార్టీలు తమ మేనిపెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించాలన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులందరికి ఉద్యోగాలలో 20 శాతం కోటాను కేటాయించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులందరికి ప్రతి నెల పెన్షన్ ఉచిత బస్ పాస్, ట్రైన్ పాస్‌లు, ఆరోగ్య కార్డు సంక్షేమ పథకాలలో డబుల్‌బెడ్ రూంలు, దళిత బంధు, బిసి రుణాలు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టుల పాత్ర కిలకమని, వారికి ఇళ్ల స్థలాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులఫోరం పార్లమెంట్ ఇంచార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల జిల్లా మిడియా కార్యదర్శి బేగరి రాజు, జిల్లా నాయకులు అకుల నవీన్‌కుమార్, సిపిఐ నాయకులు రామస్వామి, దేవునిఎర్రవల్లి సర్పంచ్ మాణిక్యరెడ్డి, బిజెపి నాయకులు అనంతరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్, మదు, సుభాన్‌రెడ్డి, మాణిక్యం, రాములు, ఎండి.మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

# కందూరు మండల సమావేశానికి రాని అధికారులు

### సమస్యలపై స్పందించని వైనం
### అధికారుల పనితీరుపై సభ్యుల ఆగ్రహం




కందుకూరు మండల సర్వసభ్య సమావేశం దృశ్యం

**కందుకూరు, జూలై 24, ప్రభాతవార్త:** కందుకూరు మండల సర్వస భ్య సమావేశం సోమవారం మండల పరిషత్ సమావేశ ప్రాంగణం లో జరిగింది. ఎంపిపి మంద జ్యోతిపాండు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అంశాల వారీగా సాగిన ఈ సమావేశంలో వివిధ పద్దులపై సభ్యులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. మూడు నెల లకు ఒకసారి జరిగే ఈ సమావేశాలకు బాధ్యత గల అధికారులు రారని వారి సహాయకులను పంపితే సభ్యులు అడిగే ప్రశ్నలకు వారి నుండి సమాదానం రాదని ప్రభుత్వ పథకాలు ఏమీ వస్తున్నాయి ప్రజా ప్రతినిధులకు సమాచారం ఉండదని ఏదైనా సమస్య ఉంటే మాత్రం ప్రజా ప్రతినిధులదే బాధ్యత అని అధికార యంత్రాంగం త మపైన భారం వేస్తుంది కాని సభ్యుల బాధలు సాదక బాధకాలు వినడానికి అధికారులు స్పందన కనిపించదని సభ్యులు ఆవేదన వ్య క్తం చేశారు. గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని పాఠశాలలో అటెండర్‌లు లేరని, అక్రమ బెల్టుశాపులు వి చ్చలవిడిగా సాగుతు న్నాయని దానివలన విద్యార్థులు బానిసల వుతున్నారని సమస్యలు పెరిగి పోతున్నాయని, మండలంలో అక్రమ మైనింగ్ కొనసాగు తుం దని, నిబంధనలకు విరుద్దంగా ఫాంల్యాండ్ వ్యాపారం మూడుపు వ్వులు అరుకాయలు అన్నచందంగా సాగుతున్నా దానివలన ఆయా గ్రామాలకు ప్రయోజనం లేకుండా పోతుందని మండలంలో మైనింగ్ మాఫియా పేట్రేగి పోతుందని పట్టించుకునే నాథుడులేదని వాపో యారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ వాత్సల్య పథకం వివరాలు ప్రజలకు తెలియజే యడం లో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ప్రజా ప్రతినిదులకే తెలి యని ఈపథకం ప్రజలకు ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులు ఉన్నవంటే ఇది ఎవరి తప్పిదమని నిలదీశారు. ఈ విశయాలను సావ దానంగా విన్న ఎంపిపి జ్యోతి, ఎంపిడిఓ వెంకట్రాములు స్పం దిస్తూ సభులు సందించిన ప్రశ్నలు వాస్తవమేనని ఇకముందు అలా జరుగకుండా చూస్తామన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలపైన సంబంధిత శాఖల అధికారుల వారి సిబ్బంది పరిశీలనలోకి తీసుకుని సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జి శమంత ప్రభాకర్‌రెడ్డి, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్ యస్ సురేం దర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

